క్లుప్తంగా

వృద్ధాశ్రమం సందర్శన



మాట్లాడుతున్న న్యాయమూర్తి అలేఖ్య

ఇల్లందకుంట: ఇల్లందకుంటలోని శ్రీరామ సాయి వృద్ధాశ్రమాన్ని హుజురాబాద్ న్యాయమూర్తులు అలేఖ్య, పద్మసాయి, జి.స్వాతి సందర్శించారు. సీనియర్ సిటీజెన్స్‌డే సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్‌ప్యాకెట్లు అందించారు. జడ్జి అలేఖ్య మాట్లాడుతూ సమాజంలో నేడు ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయాయని అన్నారు. ఆశ్రమంలో వృద్ధులను చక్కగా చూసుకుంటున్న నిర్వాహకులను అభినందించారు. ఆశ్రమ గౌరవాధ్యక్షుడు బచ్చు భాస్కర్, అధ్యక్షుడు ఎలిమిల్ల రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బచ్చు శివకుమార్, డైరెక్టర్లు మల్లికార్జున్, గణపతిరెడ్డి, బచ్చు తిరుపతి, బచ్చు సురేశ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరం

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ పరిధి వెంకటేశ్వరపల్లిలో డాక్టర్ హిమబింధు, మున్సిపల్ పరిధి ఐదోవార్డులో డాక్టర్ చందన ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. రోగులకు పరీక్షలు నిర్వహించి, జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని, దోమల నివారణకు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ హెడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్ వైజర్స్ సదానందం, రత్నకుమారి, ఏఎన్ఎంలు రజిత, ఆశాలు, సువర్ణ, సూజాత పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

వీణవంక: మండలంలోని లస్మక్కపల్లి గ్రామంలో ముద్దల ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామంలోని 250 మందికి పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆదిత్య ఆసుపత్రి వైద్యులు ఆకుల శ్రీనివాస్, విజేతరెడ్డి, సుందరి, మాజీ సర్పంచ్ సుజాతలక్ష్మణ్, కల్వల శంకర్‌రెడ్డి, మొండయ్య, దాసారపు ఇసాక్, శ్రీను, రమేశ్, మురళి పాల్గొన్నారు.

వంటగది శుభ్రంగా ఉండాలి

చొప్పదండి: సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో హాస్టల్ పరిసరాలతో పాటు వంటగదిని శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు సూచించారు. పట్టణంలోని సాంఘిక, సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయాన్ని బుధవారం సందర్శించారు. తరగతి గదులు, భోజనశాల, వంటగది, ఆరోగ్య విభాగం గదులను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ స్వాతి, తదితరులున్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

జమ్మికుంట: మున్సిపల్ పరిధి 30వ వార్డులో రూ.ఐదులక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్ మద్ది లావణ్యసంపత్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ

గన్నేరువరం: మండలంలోని చీమలకుంటపల్లె గ్రామంలో ఎంపీ నిధులతో నిర్మించే అంబేడ్కర్ సంఘం భవన నిర్మాణ పనులకు బీజేపీ, అంబేడ్కర్ సంఘం నాయకులు బుధవారం భూమిపూజ చేశారు. నిధులు కేటాయించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ జగన్‌రెడ్డి, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బామండ్ల రాజు, మొండయ్య, రవీందర్, రమేశ్, పకిడే మహేందర్, గాదె వెంకన్న, బూత్ అధ్యక్షుడు రామిడి కృష్ణమూర్తి, రాజ్‌కుమార్, చందు, శ్రీకాంత్, కనుకయ్య, శ్రీనివాస్, నరేష్, సతీష్, భాస్కర్, లచ్చయ్య, శ్రీనివాస్, సాకేత్, మధు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల నిర్మాణ పనులు పరిశీలన



రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో పురాతన శ్రీహనుమాన్ దేవా లయం ప్రహరీ తొలగించి పునఃనిర్మాణం పనులు చేపడుతున్నారు. బుధవారం దేవాలయాల పునఃనిర్మాణం కమిటీ సభ్యులు పనులను పరిశీలించారు. పాత స్థలంలోనే దాతల సహకారంతో దేవాలయం నిర్మిస్తున్న ప్పటికీ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి అధికారులకు ఫిర్యాదు చేస్తూ నిలిపివేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణం స్పందించి పనులు కొనసాగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నిర్మాణం కమిటీ సభ్యులు అంజయ్యగౌడ్, రాజేందర్‌రెడ్డి, మల్లేశంగౌడ్, నర్సింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, కోట్ల మల్లేశం, ఏగోలపు కొంరయ్య, కాసారపు పర్వారంగౌడ్, వెంకటేశం గౌడ్, గద్దం రత్నాకర్ పలువురు పాల్గొన్నారు.

నేడు ఈజీఎస్ సామాజిక తనిఖీ

- 2023–24 సంవత్సరంలో రూ.5.47 కోట్ల పనులు
- ఫైళ్లు సిద్ధం చేసిన అధికారులు
- గన్నేరువరం మండలం ఏర్పడినప్పటి నుంచి మూడో సామాజిక తనిఖీ



హన్మాజిపల్లెలో కందకాల తవ్వకం పనుల్లో కూలీలు(ఫైల్)



రికార్డులను సిద్ధం చేస్తున్న ఈజీఎస్ సిబ్బంది

గన్నేరువరం: గ్రామాల్లో ఏడాదిగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులపై మూడో విడుత సామాజిక తనిఖీకి అధికారులు సన్నద్ధమవుతున్నారు. సామాజిక తనిఖీ బృందానికి సంబంధిత రికార్డులను సిద్ధం చేసి అప్పగించే పనిలో ఈజీఎస్ అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. గన్నేరువరం మండలం ఏర్పడినప్పటి నుంచి ఇది మూడో సామాజిక తనిఖీ. 2020 మార్చిలో మొదటి సామాజికి తనిఖీ, 2020–21, 2021–22, 2022–23 మూడేళ్లది కలిపి గతేడాది ఆగస్టులో రెండో సామాజిక తనిఖీ నిర్వహించారు. 2023–24 సంవత్సరానికి సంబంధించి మూడో సామాజిక తనిఖీకి నేడు మండలానికి తనిఖీ బృందం రానున్నారని అధికారులు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ఏడాదిగా సుమారుగా రూ.5,47,88,164 కోట్ల పనులను కూలీలు, మెటీరియల్స్ ద్వారా చేపట్టారు.

ఇదీ పరిస్థితి

వలసలను నిరోధించడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా గ్రామాల్లోని కూలీలకు పనులతో ఉపాధి కల్పించడం ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా ఈ పథకంలో ఏ పనులు చేపట్టారు, చేపట్టిన పనులు ఎంతవరకు జరిగాయి, కూలీలకు డబ్బులు అందాయా.. అనే వాటిపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. కాగా మండలంలోని ఆయా గ్రామాల్లో చెరువులు, కుంటలు, కాల్వల్లో పూడికతీత, రహదారులు, సీసీరోడ్ల నిర్మాణాలు, హరితహారంలో మొక్కలు నాటడం, పర్యవేక్షణ, ఇంకుడుగుంతలు, వననర్సరీల్లో మొక్కలు పెంపకం వంటి పనులను చేపట్టారు.

గ్రామాల వారీగా

మండలంలోని గ్రామాల్లో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు కూలీలు, మెటీరియల్స్‌తో మొత్తం రూ.5.47,88,164 కోట్ల పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కూలీలతో రూ.3,37,13,441 కోట్లు, మెటీరియల్స్‌తో రూ.2,10,74,723 కోట్ల పనులను చేపట్టినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఇందులో ఎంతవరకు పనులు జరిగాయి, కూలీ పూర్తిస్థాయిలో చెల్లించారా అనే అంశాలను తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో గుర్తించాల్సి ఉంటోంది. గ్రామాల వారీగా కూలీలు, మెటీరియల్స్‌తో చేపట్టిన పనులు.

చెరువు, కుంటల్లో తనిఖీ ఏట్లా

వర్షాకాలం కావడంతో ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు, కుంటల్లోకి స్వల్పంగా వర్షం నీరు చేరింది. ఆయా చెరువులు, కుంటల్లో చేసిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంటుంది. ఇది ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

గ్రామాలు	చేపట్టిన పనులు
గన్నేరువరంలో	రూ.91,47,094 లక్షలు
జంగపల్లిలో	రూ.80,16,311 లక్షలు
మైలారంలో	రూ.60,26,832 లక్షలు
గునుకులకొండాపూర్‌లో	రూ.59,11,902 లక్షలు
గుండ్లపల్లిలో	రూ.40,37,793 లక్షలు
హన్మాజిపల్లెలో	రూ. 39,59,256 లక్షలు
మాదాపూర్‌లో	రూ.33,10,535 లక్షలు
ఖాసీంపేటలో	రూ.32,30,314 లక్షలు
చీమలకుంటపల్లెలో	రూ.27,47,578 లక్షలు
పారువెల్లలో	రూ.23,08,656 లక్షలు
చొక్కారావుపల్లెలో	రూ.18,55,967 లక్షలు
చాకలివానిపల్లెలో	రూ.15,38,520 లక్షలు
సాంబయ్యపల్లెలో	రూ.9,27,684 లక్షలు
గోపాల్‌పూర్‌లో	రూ.8,39,802 లక్షలు
యాస్వాడలో	రూ.5,73,974 లక్షలు
పీచుపల్లిలో	రూ.3,55,946 లక్షలు

గతంలో వేసవిలో సామాజిక చేపట్టడంతో పనులను గుర్తించడం తేలికైంది. అలాగే మొక్కలు పెంపకానికి గుంతలు తవ్వడం, నాటిన మొక్కలను సైతం గుర్తించడం కూడా సవాల్‌గా మారనుంది. వీటిపై సామాజిక తనిఖీ బృందం ఎంతవరకు వాస్తవాలు గుర్తిస్తుందో వేచిచూడాలి.

రికార్డులు సిద్ధం చేశాం



మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేయడానికి సామాజిక తనిఖీ బృందం గురువారం మండల కేంద్రానికి రానుంది. ఈ ఏడాది జరిగిన పనులకు సంబంధించిన రికార్డులు సిద్ధం చేశాం. వీటిని తనిఖీ బృందానికి అప్పగించిన అనంతరం గ్రామాల్లో బృందాలు వారీగా తనిఖీ చేపడతారు. గ్రామాల్లో గ్రామసభల అనంతరం మండల పరిషత్‌లో సామాజిక తనిఖీ సభ నిర్వహించి చేపట్టిన పనులపై పూర్తిస్థాయి నివేదిక వెలువడుతుంది.

– శంకర్, ఎంపీడీవో గన్నేరువరం

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..

12761:	తిరుపతి–కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్–కాజీపేట్–సిర్పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్–భద్రాచలం రోడ్ టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ హాజరాయ్ నిజామోద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)–ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)– ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్–కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యశ్వంత్‌పూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు

జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..

12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనరగ్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్–బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్‌టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)– శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)– లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–నిజామోద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్–బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆది) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు



మానకొండూర్ మండలంలోని కొండపల్కల గ్రామ శివారులోని సమ్మక్క సారలమ్మ గద్దెల సమీపంలో రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు రోడ్డు పక్కనుంచి వెళ్లాల్సి వస్తోంది. రాత్రివేళ గుంతలు కనిపించక ప్రమాదాలకు గురువుతున్నారు. సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి,
రాజశేఖర్, ఆర్అండ్‌బీ ఏఈ, సెల్ 94408 18867

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 87901 44227

సాదాసీదాగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం

హుజూరాబాద్: హుజూరాబాద్ మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ గందె రాధిక అధ్యక్షతన బుధవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సాదాసీదాగా జరిగింది. ఏఈ సాంబరాజు ఎజెండా చదివి వినిపించారు. 19 అంశాలను ప్రస్తావించగా 18 అంశాలకు పాలకవర్గం ఆమోదం తెలిపినట్లు చైర్‌పర్సన్ రాధిక తెలిపారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పారిశుధ్య నిర్వహణకు వినియోగించే ట్రాక్టర్లు, ఆటో ట్రాలీల రిపేర్‌కు రూ.79,600, బ్లీచింగ్, సున్నం బస్తాల కొనుగోలుకు రూ.2.23 లక్షలు, ఫాగింగ్‌మెషిన్ల రిపేర్‌కు రూ.56 వేలు, నిల్వ నీటితో దోమ లార్వాలు వృద్ధి చెందకుండా ఆయిల్‌బాల్స్ తయారీకి రూ.20 వేలు కేటాయించామన్నారు. రాబోయే వినాయక చవితి, నిమజ్జనానికి రూ.8.5 లక్షలు, పట్టణంలోని మూడు హాల్కాలలో మంచినీటి నిర్వహణకు వినియోగించే 350 ఎంఎం దయా గేటు వాల్వ్‌ల రిపేరు, మంచినీటి ట్యాంకుల వద్ద మొరం పోయడానికి రూ.12 లక్షల కేటాయింపునకు పాలకవర్గం ఆమోదం తెలిపిందన్నారు. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి బషీర్, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ అశ్విని గాంధీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషన్ రావు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ



పుస్తకాలను చూపుతున్న నాయకులు, తదితరులు

హుజూరాబాద్: పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను యువత సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బీఎన్ రావు అన్నారు. హుజూరాబాద్‌లోని గ్రంథాలయానికి హెల్త్ ఫౌండేషన్ ఎస్ఆర్‌వి సంస్థ తరుపున బుధవారం పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేశారు. గ్రంథాలయాలు యువత భవిష్యత్‌ను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, పుస్తకాలతో పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధికారి కె.లక్ష్మి, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు జనార్దన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయరావు, డాక్టర్లు రామలింగారెడ్డి, విద్యాసాగర్, కౌన్సిలర్ శ్రీనివాస్, న్యాయవాది శ్రీనివాస్, రత్నం, జగదీశ్వర్, సయ్యద్ మునీరొద్దీన్, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, మోరె సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ సబ్‌స్టేషన్‌లో బుధవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికలో పలువురు రైతులు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఫోరం చైర్మన్ వేణుగోపాలచారి హాజరైన వేదికలో ఆర్నకొండ సబ్‌స్టేషన్ పరిధిలోని రైతులు సమస్యలను ఏకరువు పెట్టారు. కార్యక్రమంలో ఫోరం సభ్యులు రమేశ్, చరణ్‌దాస్, నరేందర్, దామెర విద్యాసాగర్ రెడ్డి, అంజయ్య, డీఈ తిరుపతి, ఏడీఈ సత్యనారాయణ, ఏఈలు భూమయ్య, ఓంకార్ పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు బానిసకావొద్దు

తిమ్మాపూర్: యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్‌కు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.స్వామి సూచించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్, మాదకద్రవ్యాలు, మైనర్ డ్రైవింగ్‌పై బుధవారం అవగాహన కల్పించారు. సరదాగా అలవాటైన డ్రగ్స్ అనేక ఆరోగ్య రుగ్మతలకు కారణమవుతుందని, తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తుండాలని, డ్రగ్స్ వాడినా, విక్రయించినా శిక్షార్హులు అవుతారన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఆదిత్య హెడ్‌కానిస్టేబుల్ గంగరాజు బ్లూకోల్ట్స్ సిబ్బంది మల్లికార్జున్, సురేశ్ టీచర్లు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

తిమ్మాపూర్: రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు.. గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన దూస మణిశంకర్ భార్యతో కలిసి మంచిర్యాల నుంచి బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్‌కు కారులో బయలుదేరారు. నుస్తులాపూర్ శివారులో కారు అదుపు తప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. భార్యాభర్తలు కారులోనే ఇరుక్కుపోయారు. మణిశంకర్ డయల్ 100 ఫోన్ చేయగా ఎల్ఎండీ బ్లూకోల్ట్స్ పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని వారిని బయటకు తీశారు. అనంతరం వేరే వాహనంలో హైదరాబాద్‌కు పంపించారు.

రాస్తారోకో, విద్యాసంస్థల బంద్



మానకొండూర్‌లో మాలసంఘం నాయకుల రాస్తారోకో

మానకొండూర్/చొప్పదండి/హుజూరాబాద్/సైదాపూర్/శంకరపట్నం/చిగురుమామిడి: ఎస్సీ వర్గీరణపై సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ మానకొండూర్, హుజూరాబాద్, చొప్పదండి, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో బుధవారం మాల మహానాడు, ఇతర సంఘాల నేతలు రాస్తారోకోలు నిర్వహించారు. విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు పునఃసమీక్ష చేయాలని, ఉప కులాల వర్గీకరణ తగదని నిరసన ర్యాలీలు తీశారు. వర్గీకరణ వద్దు ఐక్యంగా ఉందామని నినాదాలు చేశారు. మోసపూరిత కుట్రతో న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించారని పలువురు పేర్కొన్నారు.

పీఆర్‌టీయూ హుజూరాబాద్ కార్యవర్గం

హుజూరాబాద్: పట్టణంలోని జెడ్పీహెచ్‌లో బుధవారం పీఆర్‌టీయూ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం హుజూరాబాద్ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా టి.మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా భాగ్యరేఖ, అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా భాస్కర్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షుడిగా సహీద సల్మా, కార్యదర్శిగా ఎం.మమత, మహిళా కార్యదర్శిగా ఎస్.పద్మ ఎన్నికయ్యారు.

● **ఎంఎస్పీ గంగాధర కమిటీ**

గంగాధర: ఎంఎస్పీ మండల నూతన కమిటీని బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకుల సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గంగాధర కొమురయ్య, అధికార ప్రతినిధిగా దోమకొండ అనిల్, ఉపాధ్యక్షులుగా గుంటుకు వినయ్, దోమకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా న్యాతరి రవి, సుంకె అంజయ్య, కళామండలి అధ్యక్షుడిగా సందరగిరి గోపి, కార్యవర్గ సభ్యులుగా నరేశ్, తిరుపతి ఎన్నికయ్యారు.

● **ఎంఈవోలను నియమించాలి**

మానకొండూర్: ఆయా మండలాలకు ఎంఈవోలను నియమించాలని డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి కోహెడ చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడారు.

● **సబ్‌స్టేషన్ ఏర్పాటుకు మంత్రి హామీ**

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరిలో 33/11 కేవీ. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్ బుధవారం వినతిపత్రం సమర్పించారు. హుస్నాబాద్‌లో మంత్రిని కలిసి విద్యుత్ సమస్య వివరించారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు మంత్రి హామీ ఇచ్చారని రవీందర్ తెలిపారు.

● **మిగిలిన సీట్ల భర్తీకి 24న కౌన్సెలింగ్**

జమ్మికుంట: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వివిధ డిప్లొమాల్లోని మిగిలిన సీట్ల భర్తీకి 24నకౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు జమ్మికుంట అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

● **క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి**

హుజూరాబాద్‌రూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో

సంక్షిప్త వార్తలు

విద్యనభ్యసిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని రాజ్యసభ మాజీ సభ్యుడు, కిట్స్ కళాశాల చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతారావు అన్నారు. మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ప్రథమ సంవత్సర విద్యార్థులు, తల్లిదండ్రుల ఓరియంటేషన్ కార్యక్రమంలో మాట్లాడారు.

● **సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్‌లో కాంగ్రెస్ నాయకులు బుధవారం ఐదుగురికి రూ.1.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

● **రుణమాఫీపై ఆందోళన చెందొద్దు**

హుజూరాబాద్: సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందొద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలో విలేకర్లతో మాట్లాడారు.

● **విద్యా శిబిరాన్ని వినియోగించుకోవాలి**

మానకొండూర్: కేజీబీవీలో మంగళవారం నుంచి పదిరోజుల పాటు నిర్వహించే విద్యా శిబిరాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని మాన

రామడుగు: ఉన్నతాధికారుల ఆదేశాలతో వెదిర కేజీబీవీలో వాయిస్ ఫర్ గర్ల్స్ శిబిరం నిర్వహించామని పాఠశాల ప్రత్యేకాధికారి కవిత తెలిపారు.

● **కారు–బైక్ ఢీ**

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం శివారులో బుధవారం కారు–బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. మండలంలోని ఆముదాలపల్లి గ్రామానికి చెందిన అకునూరి తిరుపతిరెడ్డి బైక్‌పై కేశవపట్నం వెళ్తుండగా కేశవపట్నం శివారులోని ఫంక్షన్ హాల్ నుంచి రోడ్డుపైకి వస్తున్న కారు బైక్‌ను ఢీకొంది. తిరుపతిరెడ్డికి తీవ్రగాయాలు కాగా కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించామన్నారు.

● **చికిత్స పొందుతూ మహిళ మృతి**

ఇల్లందకుంట: మండలంలోని టేకుర్తి గ్రామానికి చెందిన శ్రీరాముల సరోజన(58) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాలు... మతిస్థిమితం సరిగా లేని సరోజన మంగళవారం గడ్డిమందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. భర్త రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజకుమార్ తెలిపారు.

● **విద్యార్థులకు అవగాహన**

శంకరపట్నం: మండలంలోని తాడికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మత్తుపదార్థాలు అనర్థాలపై కేశవపట్నం ఎస్సై రవి అవగాహన కల్పించారు. మత్తుపదార్థాలకు బానిసకావొద్దని, విలువైన జీవితాన్ని పాడుచేసుకోవద్దని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. ఉత్తమ విద్యార్థులుగా పేరు తెచ్చుకోవాలన్నారు.

● **ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడులు**

శంకరపట్నం: మండలంలోని అంబాల్‌పూర్‌లో బుధవారం ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఐదు లీటర్ల నాటుసారా, బెల్లం పానకం స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు.

● **బీజేపీ నాయకుల నిరసన**

హుజూరాబాద్‌రూరల్: ఆంక్షలు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



జమ్మికుంట: మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా గ్రామస్తులు బుధవారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో నెత్తిన బోనాలతో ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. పాడిపంటలు, పిల్లాపాపలను చల్లంగా చూడాలని వేడుకున్నారు.